DD9 వార్త

తెలుగు దినపత్రిక

బుధవారం, డిసెంబర్ 03, 2025



## మేడారంలో గద్దెల ప్రాంగణ నిర్మాణాల్లో పొరపాట్లు జరగరాదు

- రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర

5 లో

## ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్

- సైబర్ మోసాలకు చెక్!
- మీ భద్రత.. మీ చేతుల్లోనే!
- ఆలోచించండి.. చెక్ చేసుకోండి
- సురక్షితంగా ఉండండి!
- ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి
- కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




6 లో





# అటవీ శాఖకే అప్రతిష్ట తెచ్చాడు..!



### ఆ సారుదంతా అవినీతి మార్గమే..

- పేరుకే పెద్ద సారూ.. చేసేదంతా చీకటి దందాలే..
- అవినీతి సొమ్ముతో కోట్లు కొల్లగొట్టాడు..
- ప్రతి వ్యవస్థ నుండి లక్షల్లో వసూలు..
- ఇటుక వ్యాపారస్తుల నుండి నెలవారి వాటాలు..
- కన్ను పడ్డదంటే కాటు వేయాల్సిందే..

2 లో

అటవీ సంరక్షణ పేరుతో నడిచే వ్యవస్థలో మూలాలు వరకు పాతుకుపోయిన అవకతవకలు బయటపడుతున్నాయి. మణుగూరులో అడవుల మధ్య సాగుతున్న అనుమానాస్పద కార్యకలాపాల పై నెలలుగా ప్రజల్లో వినిపిస్తున్న మాటలు, ఇటీవల జరిగిన పరిణామాలతో మరింత స్పష్టత పొందుతున్నాయి. అడవిని కాపాడాల్సిన బాధ్యత గల కొంతమంది అధికారులు తాము రక్షించాల్సిన వనరులకే ముప్పుగా మారారన్న భావన బలపడుతోంది. అడవి గుండా ప్రవహించే ఉపనదుల వద్ద అక్రమ ఇసుక తవ్వకాలు నిర్బంధంగా సాగుతున్నాయన్న ఆరోపణలు పలు ప్రాంతాల నుంచి వెలువడుతున్నాయి. తుమ్మల చెరువు పరిసరాల్లో మట్టిని తవ్వేస్తూ ఇటుక తయారీ వ్యాపారులు కోసం జరిగే ఈ కార్యకలాపాలు స్థానికంగా అందరికీ తెలిసిన రహస్యమే అన్నట్టుగా కొనసాగు తుండటం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. సంబంధిత అధికారులకు ఈ విషయం పై ఫిర్యాదులు వెళ్లినా చర్యలు లేకపోవడం, మౌనం వహించడం వెనుక కారణాలేంటన్న ప్రశ్నలు మరింత ముదిరాయి.

మణుగూరు, డిడి9 వార్త

## భద్రాద్రి అభివృద్ధే కూటమి లక్ష్యం

- భద్రాద్రి సంక్షేమం , సుపరిపాలన కోసమే సీపీఎం, బీఆర్ఎస్, జీడీపీ కూటమి
- నామినేషన్లో మోసం చేసేవారు ప్రజా సేవ చేయలేరు-సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్
- నిస్వార్థ సేవకులను నిలబెట్టాం -రావులపల్లి రాంప్రసాద్
- ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్థ ప్రజా పాలన-సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ

7 లో



ఎన్నికలలో పోటీ చేసేందుకు సమర్పించే నామినేషన్ ప్రక్రియలోనే తప్పుడు సమాచారం ఇస్తూ మోసపూరితంగా నిలబడాలని చూసే అభ్యర్థులను భద్రాచలం ప్రజలు నమ్మేంత అమాయకులు కారని, నిజాయితీపరులనే గెలిపిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ స్పష్టం చేశారు. మంగళవారం భద్రాచలంలోని అన్నమయ్య హోటల్ వద్ద సీపీఎంబీఆర్ఎస్‌జీడీపీ కూటమి ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. - భద్రాచలం, (డిడి9 వార్త)

## బస్సు ప్రాంగణం పర్యవేక్షణ శూన్యం

- బస్సు సౌకర్యం లేక ప్రయాణికులకు ఇబ్బందులు
- విస్తీర్ణంలో అమితం... బస్సులు మితం
- ప్రయాణికుల ప్రాంగణం వరాహాల విశ్రాంతి గృహం
- వ్యాపారులు పారవేసిన చెత్తాచెదారంతో చండాలం
- దశాబ్దాలు గడిచిన అభివృద్ధికి నోచుకోని వైనం
- చివరి దశకు చేరిన సిమెంట్ బెంచీలు

6 లో






# అటవీ శాఖకే అప్రతిష్ట తెచ్చాడు..!

## ఆ సారుదంతా అవినీతి మార్గమే..

- పేరుకే పెద్ద సారూ.. చేసేదంతా చీకటి దందాలే..
- అవినీతి సొమ్ముతో కోట్లు కొల్లగొట్టాడు..
- ప్రతి వ్యవస్థ నుండి లక్షల్లో వసూలు..
- ఇటుక వ్యాపారస్తుల నుండి నెలవారి వాటాలు..
- కన్ను పడ్డదంటే కాటు వేయాల్సిందే..

**మణుగూరు, డిడి9 వార్త :** అటవీ సంరక్షణ పేరుతో నడిచే వ్యవస్థలో మూలాలు వరకు పాతుకుపోయిన అవకతవకలు బయటపడుతున్నాయి. మణుగూరులో అడవుల మధ్య సాగుతున్న అనుమానాస్పద కార్యకలాపాల పై నెలలుగా ప్రజల్లో వినిపిస్తున్న మాటలు, ఇటీవల జరిగిన పరిణామాలతో మరింత స్పష్టత పొందుతున్నాయి. అడవిని కాపాడాల్సిన బాధ్యత గల కొంతమంది అధికారులు తాము రక్షించాల్సిన వనరులకే ముప్పుగా మారారన్న భావన బలపడుతోంది. అడవి గుండా ప్రవహించే ఉపనదుల వద్ద అక్రమ ఇసుక తవ్వకాలు నిర్బంధంగా సాగుతున్నాయన్న ఆరోపణలు పలు ప్రాంతాల నుంచి వెలువడుతున్నాయి. తుమ్మల చెరువు పరిసరాల్లో మట్టిని తవ్వేస్తూ ఇటుక తయారీ వ్యాపారులు కోసం జరిగే ఈ కార్యకలాపాలు స్థానికంగా అందరికీ తెలిసిన రహస్యమే అన్నట్టుగా కొనసాగు తుండటం ప్రజల్లో ఆగ్రహం రేకెత్తిస్తోంది. సంబంధిత అధికారులకు ఈ విషయం పై ఫిర్యాదులు వెళ్లినా చర్యలు లేకపోవడం, మౌనం వహించ డం వెనుక కారణాలేంటన్న ప్రశ్నలు మరింత ముదిరాయి. విలువైన మేలి జాతి చెట్లను నిలువునా కూల్చి రవాణా మార్గాల లాంటి రహదారి నిర్మాణాలకు దారిని సుగమం చేశారన్న ఆరోపణలు మరింత భయాం దోళన కలిగిస్తున్నాయి. వృక్షసంపదను రక్షించాల్సిన వారు స్వయంగా అవకతవకలలో పాలుపంచుకుంటున్నారన్న ప్రజాభిప్రా యం పెరుగుతోంది. ఇసుక రవాణాకు అనుకూలంగా మార్గం విస్తరించడం కోసం అడవిని నరికివేసిన దృశ్యాలు స్థానికులను ఆశ్చర్యానికి గురిచేశాయి. ఈ నేపథ్యంలో, కొంతమంది అధికారులు బినామీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కై సుమారు రూ.50 లక్షల మేర లావాదేవీలు జరిపారన్న ఆరోపణలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. అధిక జీతభత్యాలు పొందుతూ, చట్టపరమైన ప్రమాణాలు చేసినవారే అవినీతి మూలాలకు శరణు పొందారన్న భావన ప్రజల్లో కోపం రేకెత్తిస్తోంది. విషయం పూర్తిగా విచారించాలన్న డిమాండ్ రోజురోజుకు పెరుగుతోంది. ప్రజలు చెప్పిన అనుమానాలన్నీ పరిశీలిస్తే, మణుగూరులోని అటవీ పరిపాలనలో ఏదో పెద్ద లోపం నిక్షిప్తమై ఉందన్న సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆరోపణలు ఎంతవరకు నిజమో అనేది అధికార దర్యాప్తుతో తేలాల్సి ఉంది. అయితే అడవుల పరిరక్షణకు కీలకమైన ఈ ప్రాంతంలో ఇటువంటి వ్యవహారాలు వెలుగులోకి రావడం, మొత్తం అటవీ శాఖ నైతికతపైనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

### పట్టించుకోని పీసీసీఎఫ్ అధికారులు..

మణుగూరు ప్రాంతంలో అడ్డగోలుగా అడవిని నరికి ఇసుక కాంట్రాక్టర్లకు రహదారిని ఏర్పాటు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవడంలో ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటివ్ అఫ్ ఫారెస్ట్ అధికారులు పూర్తిగా విఫలమయ్యారని చెప్పుకోవాలి. కలెక్టర్ ఆదేశాలు ఉన్నాయని తప్పుదోవ పట్టిస్తూ లక్షల్లో మాములు తీసుకొని పచ్చని అడవిని సైతం నామరూపాలు లేకుండా చేసిన వ్యక్తులపై ఎటువంటి చర్యలు తీసుకోలేదంటే వారి విశ్వసనీయత పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గంలో ఎన్నో గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలంటే ఫారెస్ట్ అనుమతులు ఇవ్వని అధికారులు ప్రస్తుతం ఇసుక లారీల కోసం ఎలా అనుమతులు ఇచ్చారని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రధాన రహదారి విస్తరింప చేయాలంటే ఫారెస్ట్ క్లియరెన్స్ లేదని చెబుతున్నవారు ఈ రహదారికి ఎలా అనుమతులు ఇచ్చారని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. స్థానికంగా ఉన్న అధికారులకు ఇసుక కాంట్రాక్టర్లు పెద్ద మొత్తంలో డబ్బులు మొట్ట చెప్పారని వాదన బలంగా వినిపిస్తుంది. లక్షల్లో ముడుపులు తీసుకొని మౌనంగా ఉన్నారని ప్రజల్లో చర్చ బలంగా సాగుతుంది. ఎఫ్ ఆర్ వో స్థాయి వ్యక్తే లక్ష రూపాయలు తీసుకున్నాడని ఆరోపణలు ఉంటే పై స్థాయి అధికారులు ఎంతటి అవినీతికి పాల్పడ్డారో సుస్పాష్టమవుతుంది.

### ఫారెస్ట్ ఉన్నతాధికారులకు వాటాలు అందాయా..!

వన్యప్రాణి మనుగడ ప్రశ్నార్ధకంగా మారిన ప్రస్తుత రోజుల్లో అడవిని అంతం చేస్తూ అడ్డగోలు అనుమతులు ఇస్తున్న అధికారులకు వంత పాడుతున్న ఫారెస్ట్ ఉన్నతాధికారులు ఎందుకు ఈ విషయంలో స్పందించడం లేదని వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఏడు కిలోమీటర్ల మేర అడవిని నేలమట్టం చేసి అధికారికంగా ఎలాంటి చర్యలు తీసుకోకుండా అనుమతులు ఇచ్చారంటే ఎంతటి దందా జరిగిందో తెలుస్తుంది. కిందిస్థాయి సిబ్బంది నుండి పిసిసిఎఫ్ అధికారుల వరకు మాములు అందాయని ప్రజల్లో చర్చ జరుగుతుంది. పై స్థాయి సిబ్బందికి ఫిర్యాదులు చేసినప్పటికీ పట్టించుకోకపోవడంపై వీరిపై అవినీతి ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. జిల్లాస్థాయి వ్యక్తుల నుండి స్థానికంగా ఉన్న ప్రధాన అధికారి వరకు లక్షల్లో ముడుపులు అందాయని తెలుస్తోంది. ఏది ఏమైనప్పటికీ అడవిని పరిరక్షించాల్సిన అధికారులు చట్టాలను తుంగలో తొక్కి మామూళ్ల మత్తులో జోగుతున్నారని తెలుస్తోంది. అన్ని ఆధారాలతో రేపటి ప్రత్యేక కథనం..

# కారు డోర్‌ను ఢీకొట్టిన బైక్

- యువకుడు మృతి
- మొక్కజొన్న కంకి కొనడం కోసం ఆగడంతో ఘోరం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , పాల్వంచ డిసెంబర్ 2 (డిడి 9 వార్త)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం జగన్నాధపురం వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రోడ్డు పక్కన మొక్కజొన్న కంకి కొనుగోలు చేసేందుకు ఆగిన కారు డ్రైవర్, వెనుకనుంచి వస్తున్న బైకర్ ను గమనించకుండా డోర్ తెరవడంతో బైక్ బలంగా ఢీకొని ఒకరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... భద్రాచలం వైపు వెళ్తున్న టీఎస్ 28 ఎం 4041 నంబరు గల కారును డ్రైవర్, రోడ్డు పక్కన కంకులు విక్రయించే దుకాణం వద్ద ఆపాడు. కారులోంచి దిగేందుకు వెనుక నుంచి వస్తున్న వాహనాన్ని గమనించకుండా ఒక్కసారిగా డ్రైవర్ డోర్ తీశాడు. అదే సమయంలో బైక్ పై ప్రయాణిస్తున్న బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామానికి చెందిన రాఘువేందర్ రెడ్డి (22) ఆ డోర్ ను బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో రాఘువేందర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల సహాయంతో బాధితుడిని హుటాహుటిన పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున రోడ్డు పక్కన ఉన్న మొక్కజొన్న కంకుల దుకాణాలను వెంటనే తొలగించాలని స్థానికులు కోరు





# గొప్పగొప్పగుహలు...సురగొం డయ అందాలు..!!

- అబ్బుర పరచె రాతిగుహలు,
- ఈ గుట్టను తిలకించుటకు దేశ విదేశాల పర్యాటకులు,
- హైద్రాబాద్ నుంచియె కాకుండ
- అమెరికా, జపాన్, మలేషియ, దేశస్తులు రాక,,
- ఈగుట్టలో పర్యాటకులకు తాగు నీరు ,రోడ్డు సౌకర్యం కల్పించాలె
- రాష్ట పర్యాటక పరిశోధన బృందం వెల్లడి,,



**ఏటూరునాగారం క్రైం**
**డిశంబర్ 02( డిడి 9వార్త)**

ఏజెన్సీలొని అడవు లు,గుట్టలు,రాతి గుహలు ఎంత అద్భుతమొ అంటున్నారు పర్యాటకులు, ములుగు జిల్లాలోని అడవులు చెరువులు గుట్టలబొరియలు చూపరులను అబ్బురపరచెవిధంగా ఉన్నాయి, జిల్లాలోని తాడ్వాయి మండలం దామెరవాయి సమీపం లోగల సూరగొండయ్య గుట్టలొ చిత్ర,విచిత్రాల రాతిగుహలు ఉన్నాయి అడవిలొ చెట్లపొదల మద్యన విసిరిపారేసినట్లుగా ఉంటాయి. అంతేకాకుండా ఈగుట్టరాళ్లపై యేసుప్రబును ప్రార్థించె శిలలు అక్కడక్కడ కనిపిస్తున్నాయి. దీన్నిబట్టిచూస్తె రాతియుగంలో కూడ ఆదిమానవులు రకరకాల దేవుల్లను పూజించినట్లు విటినిబట్టి తెలుస్తుంది,

**ఈగుహల చరిత్ర ఏనాటిదో?**

ఈ రాతిగుహల చరిత్ర ఏనాటిదో అని చూసిన పర్యాటకులు ప్రొఫేసర్లు ,సైంటిస్టులు, తెలుపారు, ఈరాతిగుహల్లొ అబ్బుర పరచె పనిముట్లు రాతితొ చెక్కబడిన శంఖు, చక్రం,కొడవళ్లు, గొడ్డళ్లు, నీటిగోళాలు ఉన్నాయి దీన్నిబట్టిచూస్తె ఊ గుహలు రాతియుగంలోని వనిపరశోదనలొ తెలుస్తుంది, అడవుల్లొ నిరాయుదుగా ఉన్న ఆదిమ మనుషులు జంతువుల నుంచిరక్షణగ ఈ పనిముట్లను తయారు చేసుకున్నట్లుగ ఉన్నవి, దేశ,విదేశాల నుంచి వచ్చిన పర్యాటకులు ఎంతొ ముచ్చట గొలుపుతున్నారు, అంతెకాకుండా ఈ గుహలచుట్టు రక్షణగా రాతితో చేసిన వలయం చుట్టు పేర్చినట్లుంది, ఈ గుహల పైన ,చుట్టు అమర్చిన బలంగా ఉండె నల్లరాళ్లు కదిపితె కదలకుండా శక్తివంతమైనవిగా ఉన్నాయి, అప్పటి ఆదిమ మానవులు ఎంత బలవంతులుగా ఉండేదో తెలుస్తుంది,,సుమారుగా సూరగొండయ గెట్టలొ 200 దాక గుహలు ఉన్నాయి ఎంతొ ఆశ్చర్యం వేస్తుంది .1989 లొ వెలుగులోకి వచ్చాయి అప్పటి వరంగల్ జిల్లాకలెక్టర్ గా పనిచేసిన శాలినిమిశ్రా ఊగుట్టను సందర్సించారు, ఈ గ్రామానికి చెందిన ఇద్దరు ముగ్గురు యువకులు మోరె బిక్షపతి, అప్పాజి,తిరుపతి, బాగె నర్సింహులు, కోటేష్, లు తాడ్వాయి విలేకర్లదృష్టికి తెచ్చారు ఈరాతిగుహల చరిత్ర ఏనాటిదో? అని ప్రచురితమయింది, ఈశీర్సికను చూసిన కలెక్టర్ గుట్టను సందర్సించారు, పురావస్తు,పరిశోదన శాఖలకు తొలిపారు, వాల్లువెలుగులోకి వచ్చెవిధంగా కృషిచేశారు.

# ఏటూరునాగారం మండలంలో బిఆర్ఎస్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలతకు ఘన స్వాగతం

**మంగపేట, డిసెంబర్ 02డీడీ 9వార్త**

మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కాకులమర్రి శ్రీలత లక్ష్మణ్ బాబుకు ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు ప్రకటిస్తున్నారు. బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, టౌన్ అధ్యక్షుడు కాజా పాషా ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం జరిగింది. 3వ వార్డు సభ్యుడు బట్టు మానస, 9వ వార్డు సభ్యుడు గోపి పర్వతాలు ఎల్లయ్యతో కలిసి శ్రీలత ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటికెళ్లినా, గడపదాటినా, కాకులమర్రి కుటుంబం గతంలో అందించిన సేవలను ప్రజలు కృతజ్ఞతగా స్మరించారు.



మా బాబుకు చికిత్స చేయించారు... మా ఇళ్ల సమస్య తీర్చారు మాకు స్థలాలు ఇచ్చారు ఎల్లప్పుడూ అండగా నిలిచారు అని ప్రజలు స్వయంగా చెబుతూ, శ్రీలత అక్కను భారీ మెజారిటీతో గెలిపించాలనే సంకల్పాన్ని వ్యక్తం చేస్తున్నారు.

గ్రామపంచాయతీని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు శ్రీలతకు అవకాశం ఇవ్వాలని ప్రజల ఆకాంక్ష. గెలుపు సునాయాసమేనని బిఆర్ఎస్ కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

ఈ ప్రచార కార్యక్రమంలో: తుమ్మ మల్లారెడ్డి, కాకులమర్రి ప్రదీప్ రావు, కూనూర్ అశోక్, ఎండి వలీ బాబా, కోనేరు నాగేష్, తాడూరి రఘు, తూరం పద్మ, ప్రమీల, లలిత, సఫియా, సర్దార్ పాషా, వెంకట్రావు, నరసయ్య, కుమ్మరి చంద్రబాబు, గండేపల్లి నరసయ్య, బాస పుల్లయ్య, బాలకృష్ణ, బాసాని శేఖర్, బట్టు గోపి, పర్వతాలు ఎల్లయ్య, జాడి భోజరాజు, యలవర్తి శ్రీనివాసరావు, గుండారపు శీను, గుండారపు రాజు, తాండ్ర విజయ్ తదితరులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మేడారం భక్తుల సౌకర్యం కోసం జిల్లా ఎస్పీ ముందు చూపు

- గట్టమ్మ దేవాలయం వద్ద భక్తులకు
- ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు చర్యలు
- రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపిఎస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం మహా జాతర కోసం వచ్చే భక్తులు ముందుగా జాకారం సమీపంలోని గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించుకుంటారని, ఆ సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఏర్పాట్లు చేయాలని ములుగు జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్ ఐపీఎస్ అన్నారు. నూతన రహదారుల ఏర్పాట్ల విషయమై, రోడ్డు విస్తరణ పనుల విషయమై అధికారులతో కలిసి స్వయంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని, వివిధ శాఖల అధికారులతో కలిసి సమన్వయం చేసుకుంటూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్పి రవీందర్, ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్ నాయక్, ములుగు సిఐ సురేష్, ములుగు ఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.







# సర్పంచ్ కి నామినేషన్ వే సిన అచ్చునూరి కిషన్ ముదిరాజ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు మండలంలోని ఇంచర్ల గ్రామ పంచాయితీ'లో సర్పంచ్, వార్డు మెంబర్'కి నామినేషన్ వేసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అచ్చునూరి కిషన్ ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి, అవినీతి నిర్మూలన యువత తోనే సాధ్యం అని తెలియ జేస్తూ, యువత రాజకీయాల్లోకి వచ్చి, ప్రతి ఎన్నికల్లోనూ పోటీ చేసి సమాజ సేవలో భాగస్వామ్యం కావాలని, ఆదర్శవంతమైన గ్రామాలను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమం యువత, నిరుద్యోగులతోనే సాధ్యం అయిందని, యువత తలుచుకుంటే రాజ్యాలే కులిపోయాయని, యువత తోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, కావున ప్రజలు యువతను ప్రోత్సాహించి, ఆదర్శవంతమైన గ్రామాలకు మీ వంతు తోడ్పాటు అందించి అభివృద్ధి'లో భాగస్వామ్యం కావాలని తెలియజేశారు.



# తు తు మంత్రంగా గుంతలు పూడ్చెపనులు..!!

- కంకర రాళ్లు పోసి వదిలేసెను,,
- ఇష్టారాజ్యంగా కాంట్రాక్టర్ ప్యాచ్ వర్కు చేసె,,
- నిధులు దుర్వినియెగం చేసెను

**ఏటూరునాగారం క్రైం**
**డిశంబర్ 02 (డిడి 9 వార్త)**

తు తు మంత్రంగా చిప్స్ పోసి వదిలేసెను ఈ తతంగం పనులు కాటాపురం రోడ్డుకు చేసి వదిలేసెను అధికారులు దృష్టిపెట్టి చివాట్లు పెట్టిడంతొ సర్ధుకున్నట్లు తెల్సిందీ తాడ్వాయి నుంచి కాటాపురం వేల్లేరోడ్డుకు గుట్టమూల వద్ద, గంగారం ఎస్టి కాలనీకి వెల్లెదారి సమీపంలొ, నీళ్లవాగుకు పర్లాంగు దూరంలో గుంతలు పడ్డాయి గత ఏడాది కుండపోతగా కురిసిన వర్షాలకు వరదతొ రోడ్డు కొట్టటుకు పోయింది ఆ కందకాలు మరమ్మత్తులు చేయకుండా వదిలేశారు. ఆదేవిధంగా వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు, పలుదపాలుగా రైతులు,ప్రజలు అధికారుల దృష్టికితీసుకెల్లారు అయినప్పటుకి పట్టించు కోవడం లెదు ఈ కందకాలలొ రెండురోజుల కిందట ఆర్ అండ్ బి శాఖ ద్వార పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గుంతల్లొ చిప్స్ పోసినట్లు తెల్సింది ఈ గుంతల్లొ చిప్స్ పోసివదిలేశారనె ఆరోపనలు వస్తున్నాయి పోసిన చిప్స్ కుడా క్యూరింగ్ గాని చదును గాని చేసిన దాకలాలు లేవు, పనులు సక్రమంగా చేయకపోవడం ఎంతనిర్లక్షంగా ఉందొ తెలుస్తుందంటున్నారు మరమ్మత్తు పనుల పేరుతొ కాంట్రాక్టర్లు నాణ్యతలేని పనులుచేస్తున్నారు నిధులు దుర్వినియేగమె తప్ప చేసెదేమి లేదంటున్నారు గుంతలు పూడ్చినపనులను కూడ అధికారులు ఇప్పటికి పరశీంచలేదు, తాడ్వాయి నుంచి కాటాపురం రోడ్డునె కాకుండా వేరెప్రాంతాలలోరోడ్డుపై గుంతలు పడితె కూడ ఇటువంటి పనులు చేసినట్లు తెల్సిందంటున్నారు. గుంతల్లొ చిప్స్ పోయడం తొ భైకులు ఆటోలు వెల్లుతున్నక్రమంలొ అదుపు తప్పిపడి ప్రమాదాలు జరుగుతున్నాయి,



# సొంతగూటికి మాజీ సర్పంచ్... - చాప ముత్తయ్య

**పినపాక , డిసంబర్ 2 డి డి 9 వార్త**

అశ్వాపురం మండలం సీతారామపురం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ చాప ముత్తయ్య ఈరోజు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య వారి ఆధ్వర్యంలో.పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చాప ముత్తయ్య మాట్లాడుతూ.. తిరిగి మళ్ళీ కాంగ్రెస్ పార్టీలో భాగం కావడం సంతోషంగా ఉందన్నారు.కాగా సీతారామపురం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా చాప ముత్తయ్య గారిని ఖరారు చేయడం జరిగిందిని తెలిపారు.ఈ కార్యక్రమంలో బెల్లి బాబురావు, కందుల వెంకన్న, బచ్చలకూర నరసింహారావు, బెల్లి వెంకన్న,బెల్లి రామారావు జానపాటి కోటేశ్వరరావు,ముక్కెర మల్లయ్య బెల్లి ముత్తయ్య, సూర్యనారాయణ, దొడ్డ రాంబాబు, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు...



# 4వ వార్డుకు నామినేషన్ వేసిన మూడు లీల

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామంలో నాలుగో వార్డు ఎస్సీ మహిళకు రిజర్వు కావడం జరిగింది. దీనితో కాంగ్రెస్ పార్టీ తరపు నుండి వీర్లపల్లి గ్రామానికి చెందిన మూడు లీల మంగళవారం నామినేషన్ వేయడం జరిగింది. ఆమె వెంట నాయకులు చిర్ర వీరస్వామి, శ్రీహరి ఉన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదు

**జనగాం,డిసెంబర్2,(డిడి9 వార్త)**

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదు రఘునాథపల్లి ఎస్ఐ నరేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు రఘునాథపల్లి మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్నందున ఎట్టి పరిస్థితులలో అక్రమంగా మద్యం నిల్వ మరియు అమ్మకాలు చేయకూడదని బెల్ట్ షాప్ లు నడపకూడదు అని తెలిపారు ఊర్లోని ప్రజలు ఎవరు కూడా సోషల్ మీడియా లో ఎలాంటి రెచ్చగొట్టే వాక్యలు గాని, శాంతి భద్రతలకు విఘాతాం కలిగించే చర్యలు గాని చేయకూడదు,చెసినచో మండల తహసీల్దార్ ముందు బైండోవర్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు పంచాయితీ ఎన్నికలు సజావుగా జరిగేటట్లు అందరూ సహకరించాలని కోరారు ఏదైనా సమస్యలు ఉన్న యెడల డయల్ 100 లేదా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712685035,ఎస్ హెచ్ ఓ నెంబర్ 8712685211 చెయ్యాలని సూచించారు







# ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ ఓరియంటేషన్ ప్రోగ్రాం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ దివాకర అధ్యక్షతన స్క్వేర్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ములుగు జిల్లా పరిధిలోని 40 ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్ పై ఒక్క రోజు ఓరియంటేషన్ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా మై సెల్ఫ్ అనే ఈవెంట్ ను ప్రారంభించిన తర్వాత జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులకు కెరీర్ ఎంపికలో స్పష్టత, దిశానిర్దేశం ఎంతో ముఖ్యం అని తెలిపారు. ఈ నేపథ్యంలో మొత్తం 30 ప్రత్యేక సెషన్లు ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ తరగతులు నిర్వహించనున్నట్లు వివరించారు. ప్రతి సెషన్ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడం, భవిష్యత్ లక్ష్య నిర్ధారణ, వ్యక్తిత్వ వికాసం, ఉన్నత విద్యావకాశాలు, పోటీ పరీక్షల అవగాహన, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించనుందని తెలిపారు. ఈ సెషన్లను ఉపాధ్యాయులు సమర్థవంతంగా సమన్వయం చేసి, ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమం నుండి గరిష్ట ప్రయోజనం పొందేలా చూడాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల జీవితాల్లో మార్పు తీసుకురావడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా కీస్టోన్ పాఠశాలల ఫౌండర్ శ్రీ లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ, ములుగు వంటి మారుమూల ప్రాంతాల్లో విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసే బాధ్యత క్రియాశీలకమని, ఈ కార్యక్రమం ద్వారా ఒక్క విద్యార్థి ప్రయోజకుడు అయినా విజయం సాధించినట్టేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా ప్రోత్సహించాలని తెలిపారు. అదేవిధంగా, విద్యార్థులకు అందుబాటులో ఉన్న ఉన్నత విద్యా అవకాశాలు, స్కాలర్‌షిప్‌లు, ప్రపంచ స్థాయి అవకాశాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంచి ప్రతిభ కనపరచిన 5 గురు విద్యార్థులకు డిగ్రీ పూర్తి చేసే వరకు స్కాలర్షిప్ అందచేస్తామని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి సిద్ధార్థ రెడ్డి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ద్వారా ఉపాధ్యాయులు పొందే అవగాహన పాఠశాలలస్థాయిలో విద్యార్థులకు ఉపయోగపడేలా అమలు కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి పాఠశాలలో సమగ్ర కెరీర్ గైడెన్స్ వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ అర్షం రాజు, ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, స్క్వేర్ ఫౌండేషన్ ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నేతలతో కీలక సమావేశం

- **సర్పంచ్ అభ్యర్థులకు పల్లా రాజేశ్వర్ రెడ్డి దిశానిర్దేశం**

**జనగాం,డిసెంబర్2,(డిడి9 వార్త):**

జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతల సమావేశం నిర్వహించారు.బిఆర్ఎస్ అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ప్రత్యేక మార్గదర్శకాలు అందించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామానికీ సంక్షేమ పథకాలు అందించినది కేసీఆర్ గ ప్రభుత్వం అని పేర్కొన్నారు ఇంటింటికీ నల్ల కనెక్షన్లు, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, పెన్షన్లు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, గ్రామ రహదారులు వంటి అనేక పథకాలు బిఆర్ ఎస్ పాలనలోనే ప్రజలకు చేరాయని గుర్తు చేశారు

ప్రభుత్వంలోకి వచ్చి రెండేళ్లు అయిన కాంగ్రెస్ ఏ ఒక్క వాగ్దానం కూడా నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు.4 వేల పెన్షన్ ఇవ్వలేదు,రైతు బంధు నిలిపివేశారు,రైతు భీమా నిలిపివేశారు,మహిళలకు నెలకు 2500 ఇవ్వలేదు,విద్యా భరోసా కార్డ్ ఇవ్వలేదు,పెళ్లికూతురికి తులం బంగారం అందించలేదు,2 లక్షల రుణమాఫీ చేయలేదు,విద్యార్థినులకు స్కూటీలు ఇవ్వలేదు,వరి కొనుగోలులో బోనస్ ఇవ్వలేదు అని ఎద్దేవా చేశారు. ఓటు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ కే ఉందన్నారు



# ప్రిసైడింగ్ ఆఫీసర్ (POs) లకు శిక్షణా కార్యక్రమం..

- **శిక్షణ కోసం నియమించబడిన ఉద్యోగులందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కోరిన సహాయ జిల్లా ఎన్నికల అధికారి..**

**మణుగూరు.డిసెంబర్02, (డి డి 9వార్త).**

గ్రామ పంచాయతీ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణలో భాగంగా మణుగూరు మండల పరిధిలో నియమించబడిన ప్రిసైడింగ్ అధికారులు (POs) లకు శిక్షణ కార్యక్రమం 0312 2025 తేదీన మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00గంటల వరకు మణుగూరు లోని కిన్నెర కళ్యాణమండపం లో నిర్వహించబడుతుంది అని సహాయ జిల్లా ఎన్నికల అధికారి (ADEA) మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్ (MPDO)శ్రీనివాసరావు తెలిపారు.ఈ శిక్షణ ను ఒక్క సెషన్ గా మధ్యాహ్నం ఏర్పాటు చేయడం ద్వారా పాఠశాలల పనితీరుకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోబడినవి అని వారు తెలిపారు. ఎన్నికల నిర్వహణ లో ఖచ్చితత్వం,పారదర్శకత మరియు సజావైన వ్యవస్థ ను నిర్ధారించడానికి ఈ శిక్షణ అత్యంత కీలకమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మణుగూరు మండలం లోని వివిధ శాఖల్లో విధులు నిర్వర్తించే, శిక్షణ కోసం నియమించబడిన ఉద్యోగులందరూ పైన సూచించిన శిక్షణా కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని, శిక్షణలో పాల్గొనడం ప్రతి ప్రిసైడింగ్ అధికారి యొక్క బాధ్యత, మరియు ఎన్నికల ప్రక్రియ విజయవంతం కావడానికి ఇది అత్యంత అవసరం అని ఆయన తెలిపారు.



# మల్లంపల్లిలో కాంగ్రెస్ సర్పంచ్ ఎన్నికల సమర శంఖం

- జన నాయకుడు శ్యామ్ రావుకు జన నీరాజనాలు
- మల్లంపల్లి సర్పంచ్ అభ్యర్థి ల్యాద శ్యాంరావు నామినేషన్
- అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రారంభించిన ఎన్నికల సమరం
- మల్లంపల్లి మండలం తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే
- శ్యామ్ రావు గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి
- కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మంత్రి ధనసరి సీతక్క ఆశీస్సులతో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ సహాయ సహకారాలతో మల్లంపల్లి అభివృద్ధి జరగాలంటే అధికార పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ములుగు జిల్లా అధ్యక్షులు వంగరవ యాదవ్ ప్రతి గడపగడపకు తిరుగుతూ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ స్థానికంగా నిత్యం ప్రజలతో ఉంటూ అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తున్న ల్యాద శ్యాంరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. మల్లంపల్లి మేజర్ గ్రామపంచాయతీ నందు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా ల్యాద శ్యాంరావు మరియు 12 మంది వార్డు సభ్యులు నామినేషన్ వేస్తున్న సందర్భంగా భారీ జన సందోహంతో అంబేద్కర్ కి పూలమాల వేసి అక్కడినుండి గ్రామపంచాయతీ వరకు ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ములుగు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్ మాట్లాడుతూ నిత్యం ప్రజలలో ఉండి ప్రజా సమస్యలకు కృషి చేసే వ్యక్తులు ల్యాద శ్యామ్ రావు అని అన్నారు. ల్యాద శ్యాంరావు ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. మహిళకు ఉచిత బస్సు, ఆరోగ్య శ్రీ రూ.10లక్షలకు పెంపు, రూ.500కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సన్నాలకు రూ.500 బోనస్, పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రైతు రుణమాఫీ, కొత్త రేషన్ కార్డులు, వరుస నోటిఫికేషన్లతో ఉద్యోగ నియామకాలు చేపడుతున్న రాష్ట్ర ప్రభుత్వం మల్లంపల్లి మండలాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని అన్నారు. మంత్రి సీతక్క కృషి తో 20 నెలలలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేసిన పలు రకాల అభివృద్ధి పనులు మరియు పథకాలతో మల్లంపల్లి మండలాన్ని అభివృద్ధి పథాన నడిపింది అని అన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ గ్రామ పంచాయతీ పాలకవర్గాన్ని గెలిపించాలని ప్రజలను కోరుతూ నామినేషన్ వేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ములుగు సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తి రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి గార్లతో పాటుగా మల్లంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు, మహిళలు, అనుబంధ సంఘాల నాయకులు, సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు.





# మేడారంలో గద్దెల ప్రాంగణ నిర్మాణాలలో పొరపాట్లు జరగరాదు

- రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెల ప్రాంగణంలో రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని, మేడారం రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ దేవాలయం అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కెకాన్, డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్ లతో కలసి పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదివాసి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా గద్దెల ప్రాంగణంలో ఏర్పాటు చేస్తున్న రాతి నిర్మాణాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని , రహదారి విస్తరణ పనులలో వేగం పెంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న క్యూ లైన్స్ రెలింగ్ పనులను మేడారం స్తూపం వద్ద సర్కిల్ సుందరీకరణ పనులను, పరిశీలించి జాతర సమీపిస్తున్న తరుణంలో ముందస్తు వనదేవతల సందర్శనార్థం మొక్కులు చెల్లించడానికి వచ్చే భక్తులకు ఆటంకం కలగకుండా చూడాలని మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్దేశించిన గడువులోపు అభివృద్ధి పనులను పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు

# సమన్వయంతో పనిచేస్తే విజయవంతం అవుతాం

- ఆర్టీసీ అధికారులతో సమన్వయ సమావేశం
- జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకాన్, ఐపిఎస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారం మహా జాతరలో సమన్వయంతో పని చేస్తే సమిష్టిగా విజయవంతం అవుతామని ములుగు జిల్లా ఎస్పీ సుదీర్ రామ్నాథ్ కేక ఐపీఎస్ అన్నారు. ఆర్టీసీ సంస్థ అధికారులతో ఏర్పాటుచేసిన సమీక్ష సమావేశంలో అధికారులతో చర్చిస్తూ మహా జాతర సందర్భంగా భక్తులను మేడారంకు తీసుకువచ్చే బృహత్కర బాధ్యత ఆర్టీసీ వ్యవస్థపై ఉందని, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల రక్షణ వంటి గురుతర బాధ్యత పోలీసు వ్యవస్థ పై ఉందని, అందువలన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగించకుండా ఈ రెండు వ్యవస్థలు కలిసి పని చేయాలని ఈ సందర్భంగా ఆర్టీసీ అధికారులను కోరారు. జాతర సమయంలో భక్తులు ఇబ్బంది పడకుండా ఉండేందుకు గాను, ట్రాఫిక్ నియంత్రణకు వీలుగా ఆర్టీసి పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఆర్టీసీ బస్సులు బ్రేక్ డౌన్ అయిన సమయంలో వాహనాలను వీలైనంత త్వరగా రహదారుల నుండి తొలగించేందుకుగాను ఏర్పాటు చేసుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో డి ఎం ఓ రవిచంద్ర, ఆర్ ఎం ఓ సురేష్, ములుగు డిఎస్పి రవీందర్, పస్ర సిఐ దయాకర్, ఆర్ఐ స్వామి, పాల్గొన్నారు





## కోమ్ముగూడెం, గ్రామ పంచాయితీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా సోయం.సత్యవతి నామినేషన్ ధాఖలు

**పినపాక ,దమ్మపేట. డిసెంబర్. 2 (డి డి 9 వార్త )**

దమ్మపేట మండలం జెమేధార్ బంజర్ గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద కొమ్ముగూడెం గ్రామ పంచాయితీ బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి గా సోయం సత్యవతి నామినేషన్ వేసి రిటర్నింగ్ ఆఫీసర్ ,అధికారికి నామినేషన్ ధాఖలు చెసారు.ఈ కార్యక్రమం లో అశ్వరావుపేట నియోజకవర్గ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం దమ్మపేట మండలం బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజబాబు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**కన్నాయిగూడెం, డిసెంబర్ 2, డిడి-9వార్త :**


ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలోని గుర్రెవుల గ్రామంలో సోమవారం మాక్స్ (MACS) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంఆర్వీ సర్వర్ పాషా, వ్యవసాయ అధికారి ముంజా మహేష్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోకూడదని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దనే వరి ధాన్యాన్ని అమ్మాలని సూచించారు. రైతుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం తగిన మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ కళ్యాణి, ఆర్ ఐ గణేష్, చిట్టం శ్రీనివాస్, కొనుగోలు కేంద్ర ఇన్చార్జి పూజారి వెంకటేష్, రైతులు పూజారి నరేష్, సత్యం, సంతోష్ తో పాటు మహిళలు, హమాలీలు పాల్గొన్నారు.

## సెంట్రల్ వర్క్ షాప్ స్కిల్డ్ మౌల్డింగ్ కాంట్రాక్టు పని ప్రారంభం

**డిడి9వార్త /రామగుండం డిసెంబర్ 2:**

సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ నందు సోమవారం నాడు స్కిల్డ్ మౌల్డింగ్ కాంట్రాక్ట్ వర్క్ కాంట్రాక్టర్ కె చందు ద్వారా ప్రారంభం అయినది.ఈ ప్రారంభ కార్యక్రమంలో. సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ఏ ఐ టీ యూ సి,కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టఫర్, వర్క్ షాప్ ఫిట్ సెక్రటరీ నరేష్ కాంట్రాక్టర్ కె చందు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో గుర్రం శ్రీనివాస్,రాజు ,సూర్య, బిక్కులాల్,మోహన్,నవీణ్, సై ధూలు,బాలకృష్ణ,ప్రసాద్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ ,కాంగ్రెస్ నుండి బీజేపీలోకి భారీగా చేరికలు

**జనగాం,డిసెంబర్2,(డిడి9 వార్త)**


రఘునాథపల్లి మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పుప్పాల వేణు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, బీఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల కు చెందిన పలువురు నాయకులు మంగళవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా మేకలగట్టు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు ముక్క విమల, తమ అనుచరులతో కలిసి పార్టీ మార్పు ప్రకటించారు. మొత్తం 30 మంది నాయకులకు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కవాటి ముత్యాలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఉడుత రంజిత్ యాదవ్, OBC మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యావర రాజు, నాయకులు మార్కాపురం శ్రీకాంత్, బోళ్ల అఖిల్, వసంత్, కనకరాజు, సురేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్క ఆశీర్వాదంతో...

- **నియామక పత్రం అందుకున్న పైడాకుల**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

హైదరాబాద్ నందు గల గాంధీభవన్ నందు టిపిసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదుగా ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియామక పత్రాన్ని పైడాకుల అశోక్ అందుకున్నారు. ఈ సందర్భముగా అశోక్ మాట్లాడుతూ రెండవసారి నన్ను నమ్మి నాకు ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నియమించిన ఏఐసీసీ అగ్ర నేతలకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి, మంత్రి సీతక్క కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్న అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే కష్టపడిన ప్రతి ఒక్కరికి అండగా నిలుస్తుంది అని, పనిని బట్టి వారికి పదవులు ఇస్తారని అన్నారు. నాకు మరొకసారి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సీతక్క అడుగు జాడల్లో నడుస్తూ కాంగ్రెస్ పార్టీని నిలబెట్టడమే లక్ష్యంగా పని చేస్తా అని అన్నారు.



# బస్సు ప్రాంగణం - పర్యవేక్షణ శూన్యం





- **సరైన బస్సు సౌకర్యం లేక ప్రయాణికులకు అసౌకర్యం**
- **విస్తీర్ణంలో అమితం కానీ బస్సులు మాత్రం మితం**
- **ప్రయాణికుల ప్రాంగణం వరాహాల విశ్రాంతి గృహం**
- **వ్యాపారులు పారవేసిన చెత్తాచెదారంతో చండాలం**
- **దశాబ్దాలు గడిచిన అభివృద్ధికి నోచుకోని వైనం**
- **చివరి దశకు చేరిన బస్సు ప్రాంగణంలోని సిమెంట్ బెంచీలు**

**చర్ల, డిసెంబర్ 2( డిడి 9 వార్త)**

ప్రధాన మార్గాలను కలుపుతూ పోయే చర్ల బస్సు ప్రయాణ ప్రాంగణానికి కరువైన ఆదరణ కారణం సరిపడా బస్సు సౌకర్యం లేకపోవడం. చర్ల బస్సు ప్రాంగణం నుండి భద్రాచలం, వెంకటాపురం వైపుగా ప్రతిరోజు వందల సంఖ్యలో ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ తరుణంలో బస్సు సర్వీసులు పదుల సంఖ్యలో ఉండటం అసంతృప్తి కలిగించే విషయం. బస్సు ప్రయాణం సురక్షితమని భావించి ఎంతోమంది ప్రయాణికులు బస్సులో ప్రయాణించడానికి ప్రాధాన్యతనిస్తుంటారు. తీరా బస్టాండ్ కు చేరుకోగానే బస్సు కోసం కొన్ని గంటలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొనడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. చర్ల మండలంలోని అన్ని గ్రామాలకు, మారుమూల ప్రాంతాల ప్రజలకు ఆధారం చర్ల బస్సు ప్రాంగణం. దీనిని వరంగా భావించి చర్ల మండల కేంద్రానికి వివిధ ప్రాంతాల ప్రజలు వాగులు, వంకలు, అడవిని దాటుతూ ప్రాంగణానికి చేరుకుంటారు. ఈ నేపథ్యంలో సరైన బస్సు సౌకర్యం లేకపోవడం తో నిరాశే ఎదురవుతుందని, తప్పని పరిస్థితుల్లో ప్రైవేటు వాహనాలను ఆశ్రయించవలసి వస్తుందని ప్రజలు వాపోతున్నారు. విశాలమైన బస్టాండ్ ఆవరణ ఉండి కూడా అభివృద్ధికి నోచుకోకపోవడం విచారకరమని, ఏజెన్సీ ప్రాంతమైన చర్ల మండలంపై ప్రత్యేక దృష్టి సారించి బస్సు సర్వీసులను పెంచి మరిన్ని మెరుగైన సేవలు అందించాలని కోరుకుంటున్నారు. ఉదయం, సాయంత్ర వేళల్లో అదనపు బస్సు సర్వీసు సౌకర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నారు. బస్సు ప్రాంగణంలో ప్రయాణికులు కూర్చుని సేద తీరడానికి ఏర్పాటుచేసిన సిమెంట్ బెంచీలు చివరి దశకు చేరి తుమ్మితే ఊడిపోయే ముక్కు అనే చందంగా తయారయ్యాయని వాటి స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు




చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి తాగునీరు అందించాలన్న సదుద్దేశంతో దాతల సాయంతో ఏర్పాటుచేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను మరమ్మత్తులు చేయించి వాడుకోలోకి తీసుకురావాలని స్థానికులు కోరుకుంటున్నారు. బస్సు ప్రాంగణానికి వెలుపల షాపులు ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు చేస్తూ ఆదాయం ఆర్జిస్తు కుళ్లిపోయిన వ్యర్థాలను బస్టాండ్ ఆవరణ లోపల పారేస్తున్న వ్యాపారులను హెచ్చరించి వారికి తగిన జరిమానా విధించాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపారులు పారవేసిన పండ్లు, కొబ్బరి బోండాలు, ఇతర పదార్థాల వల్ల పందులు చేరి బస్సు ప్రాంగణం చుట్టు స్వైర విహారం చేస్తున్నాయని ఆరోపిస్తున్నారు. అసలే కోతుల బెడదతో విసిగిపోతుంటే పగలు రాత్రులు పందులు తిరగడం కొత్త సమస్యగా పరిణమించిందని తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని అధికారులను కోరుకుంటున్నారు. చర్ల నుండి రాజమండ్రి వెళ్ళుటకు బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించడం చాలా హర్షదాయకమని ముమ్ముందు హైదరాబాద్, గుంటూరు, వరంగల్, ఖమ్మం లకు కూడా ఎక్స్ప్రెస్, లగ్జరీ సర్వీసులను ప్రారంభించాలని ప్రజలు కోరుకుంటున్నారు. వృధాగా పోతున్న ఆర్టీసీ గదులను పునరుద్ధరించి బస్టాండ్ ఆవరణలో మరికొన్ని గదులతో షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి చిరు వ్యాపారులకు అద్దెకి ఇవ్వాలని కోరుకుంటున్నారు. ప్రధానంగా చర్ల బస్సు ప్రాంగణాన్ని అభివృద్ధి చేసి చర్ల డిపోను ఏర్పాటు చేయాలని చర్ల మండల ప్రజలు రోడ్డు రవాణా సంస్థ అధికారులను కోరుకుంటున్నారు. ఆర్టీసీ భద్రాచలం డిపో మేనేజర్ చర్ల లో డిపో ఏర్పాటు చేసే దిశగా కృషి చేయాలని కోరుకుంటున్నారు. చర్ల మండల ప్రజల చిరకాల వాంఛ చర్ల లో బస్ డిపో ఏర్పాటు చేయడం మరి స్థానికుల కోరిక తీరే సమయం కోసం వేచి చూడాల్సిందే.

# 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' – సైబర్ మోసాలకు చెక్!

- **మీ భద్రత... మీ చేతుల్లోనే! ఆలోచించండి... చెక్ చేసుకోండి... సురక్షితంగా ఉండండి!**
- **ప్రతి పౌరుడు అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 02 (డిడి9 వార్త):**

తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో 6 వారాల సైబర్ భద్రత ప్రచారం ప్రారంభమైంది. డీజీపీ శికా గోయల్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో రామగుండం కమీషనరేట్ పోలీస్‌లు, విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు.



పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ... ప్రజలు జాగ్రత్తగా ఉంటేనే సైబర్ మోసాలను అరికట్టవచ్చన్నారు. 1930 హెల్ప్‌లైన్‌కు వెంటనే ఫిర్యాదు చేయడం ఎంత ముఖ్యమో వివరించారు.

ఆరు వారాలపాటు సైబర్ అవగాహన, స్కామ్ సే బచో, హర్ స్క్రీన్ సురక్షిత్ వంటి థీమ్స్‌పై ప్రచారం చేపడతామని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఎన్ సి సి/ ఎన్ఎస్ఎస్ క్యాడెట్స్, సైబర్ వాలంటీర్లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# భద్రాద్రి అభివృద్దే కూటమి లక్ష్యం

- **భద్రాద్రి సంక్షేమం , సుపరిపాలన కోసమే సీపీఎం, బీఆర్ఎస్, జీడీపీ కూటమి**
- **నామినేషన్లో మోసం చేసేవారు ప్రజా సేవ చేయలేరు - సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్**
- **నిస్వార్ధ సేవకులను నిలబెట్టాం-- రావులపల్లి రాంప్రసాద్**
- **ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్ధ ప్రజా పాలన - సర్పంచ్ అభ్యర్ధి మానే రామకృష్ణ**

**భద్రాచలం, డిసెంబర్ 02 (డిడి9 వార్త)**

ఎన్నికలలో పోటీ చేసేందుకు సమర్పించే నామినేషన్ ప్రక్రియలోనే తప్పుడు సమాచారం ఇస్తూ మోసపూరితంగా నిలబడాలని చూసే అభ్యర్థులను భద్రాచలం ప్రజలు నమ్మేంత అమాయకులు కారని, నిజాయితీపరులనే గెలిపిస్తారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవి కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం భద్రాచలంలోని అన్నమయ్య హోటల్ వద్ద సీపీఎంబీఆర్ఎస్జీడీపీ కూటమి ఉమ్మడి సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా పోరాటాల కేంద్రమైన భద్రాచలం లో ఎన్నికల కోసం మతోన్మాద శక్తులతో జతకట్టే పార్టీలు తమ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని పునరాలోచన చేయాలని కోరారు. పదవుల కోసం అపవిత్ర పొత్తులు పెట్టుకొని ప్రజలను మోసం చేయాలని చూస్తే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్ల కాలంలో ఖనిజ సంపదను దోచుకోవడం తప్ప చేసిందేమీ లేదని ఆరోపించారు. ప్రశ్నించే పాలకవర్గాన్ని ఎన్నుకుంటేనే భద్రాచల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**నిస్వార్ధ ప్రజా సేవకులను అభ్యర్థులుగా నిలబెట్టాం -- రావులపల్లి రాంప్రసాద్**

ఈ నెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో నిస్వార్థంగా ప్రజా సేవ చేసే అభ్యర్థులనే కూటమి తరపున నిలబెట్టామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. నామినేషన్లో తప్పుడు సమాచారంతో పోటీ చేసే అర్హత కోల్పోయిన అభ్యర్థులు తమ నాయకులపై అవాకులు చవాకులు పేలడం సబబు కాదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో భద్రాచలానికి ఒరిగిందేమీ లేదని, అభివృద్ధి అంటే ఏమిటో ఐదేళ్లపాటు చేసి చూపిస్తామని ఆయన హామీ ఇచ్చారు. కూటమి బలపరుస్తున్న 20 వార్డుల అభ్యర్థులను, సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణను గెలిపించాలని కోరారు.

**ప్రజలు ఆశీర్వదిస్తే నిస్వార్ధ ప్రజా పాలన-- మానే రామకృష్ణ**

ప్రజలు ఆశీర్వదిస్తే ఐదేళ్లపాటు నిస్వార్థ ప్రజా సేవ చేస్తూ భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తానని కూటమి సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ అన్నారు. ప్రజా సేవ కోసమే ప్రభుత్వ ఉద్యోగాన్ని సైతం వదిలి రాజకీయాల్లోకి వచ్చానని, పదవి ఉన్నా లేకున్నా ప్రజల మధ్యనే ఉంటూ సేవలు అందించానని తెలిపారు. పట్టణాన్ని ముంపునుండి కాపాడేందుకు కరకట్ట పునర్నిర్మాణం కోసం కృషి చేస్తానని, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పంచాయతీ నిధులను పారదర్శకంగా వినియోగిస్తానని హామీ ఇచ్చారు.

**భద్రాద్రి సంక్షేమం కోసమే కూటమి ఏర్పాటు -- గుండు శరత్ బాబు**

అవినీతి కాంగ్రెస్ పాలన నుండి భద్రాచలానికి విముక్తి కలిగించేందుకే బీఆర్ఎస్, సీపీఎం, జీడీపీ పార్టీలు కూటమిగా ఏర్పడ్డాయని గోడ్వాన దండకారణ్య పార్టీ కన్వీనర్ గుండి శరత్ బాబు అన్నారు. కూటమి బలపరిచిన, అవినీతి మరకలేని నిజాయితీగల అభ్యర్థులతోనే భద్రాచల సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కోటగిరి ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు







# పంచాయతీ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు..

**మణుగూరు.డిసెంబర్02, (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితి సింగారం గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కలబోయిన. మాధవరావు, మరియు నాలుగవ వార్డు అభ్యర్థి ఊకే.కృష్ణవేణి గార్లను భారీ మెజారిటీ తో గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు.

సర్పంచ్ అభ్యర్థి కలబోయిన.మాధవరావు మాట్లాడుతూ.. నిరంతరం ప్రజల మద్యే ఉంటూ వారి సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి కృషి చేస్తామని,పంచాయతీ లోని అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలను కల్పించి ప్రజల అభీష్టం మేరకు శక్తి వంచన లేకుండా పని చేస్తానని, సమితి సింగారం పంచాయతీ అభివృద్ధి పథంలో దూసుకెళ్లేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి కలబోయిన.మాధవరావు,నాలుగవ వార్డు అభ్యర్థి ఊకే.కృష్ణవేణి, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేష్,త్రిమూర్తులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్న బోయినపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థి కోకో రాష్ట్రస్థాయి కి ఎంపిక

**(డి డి 9 వర్త)02 డిసెంబర్ ఏటూరు నాగారం,**

ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ హై స్కూల్ లో 8th క్లాస్ చదువుతున్న సిహెచ్ మాసయ్య కోకో క్రీడల్లో ప్రతిభను కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక య్యాడు, ఎస్ జి ఎఫ్ ఐ రాష్ట్రస్థాయి కోకో క్రీడల్లో 17 సంవత్సరాల విభాగంలో పతంగి భువనగిరి జిల్లాల్లో జరిగిన రాష్ట్రస్థాయి కోకో పోటీల్లో నవంబర్ 23, 24, 25, తేదీల్లో నిర్వహించిన క్రీడల్లో Ggovt T.W ( ఏ ఎచ్ ఎస్) విద్యార్థి ఎస్ శ్రీకాంత్ పదవ తరగతి ,సిహెచ్ మాసయ్య 8th క్లాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా తరపున ఆడి అత్యంత ప్రతిభ కనబరిచినందుకుగాను సిహెచ్ మాసయ్య ఎనిమిదవ తరగతి విద్యార్థిని సెలక్షన్ కమిటీ జాతీయ స్థాయికి ఎంపిక చేసినారు ,తెలంగాణ రాష్ట్ర జట్టు తరపున ఎస్జీఎఫ్ఐ నేషనల్ లెవెల్ లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో అయోధ్యలో జాతీయస్థాయి కోకో పోటీల్లో పాల్గొననున్నారు,

గౌట్ టీ డబ్ల్యూ ఏ హెచ్ ఎస్ చిన్నబోయినపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈసం రమేష్, పిడి వెంకటేష్, పిటి రమేష్ ,డిప్యూటీ వార్డెన్ నరసింహారావు ,మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిహెచ్ మాసయ్యను విద్యార్థిని అభినందించారు.




# గ్రామ అభివృద్ధికి పునాది సర్పంచ్ ఎన్నిక!

- **నూరు శాతం ఓటింగ్‌కు పిలుపు.. జంగపెల్లి సాగర్ విజ్ఞప్తి**

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 02 (డిడి9 వార్త):**


గ్రామ అభివృద్ధి దిశలో సర్పంచ్ ఎన్నికలు అత్యంత కీలకమని, ప్రతి ఓటరైనా నూటికి నూరు శాతం ఓటింగ్‌లో పాల్గొనాలని సామాజిక కార్యకర్త జంగపెల్లి సాగర్ గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. సర్పంచ్ ఎన్నిక గ్రామ భవిష్యత్ ఐదేళ్ల అభివృద్ధిని నిర్ణయిస్తుందన్నారు.

తాగునీరు, రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి నిజాయితీ గల నాయకుడిని ఎన్నుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని సూచించారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా గ్రామ అభివృద్ధి పట్ల నిబద్ధతగల అభ్యర్థికి ఓటేయాలని తెలిపారు.

ప్రతి ఓటు గ్రామానికి మేలు చేస్తుందని గుర్తించి, యువత మరింత చైతన్యంతో ముందుకు రావాలని ఆయన హితవు పలికారు. సర్పంచ్ ఎన్నికల్లో 100% పోలింగ్ నమోదయ్యేలా ప్రతి పౌరుడు కృషిచేయాలని జంగపెల్లి సాగర్ కోరారు.



# జిల్లాలో గెలుపుదిశగా కాంగ్రేసు అభ్యర్థులు..!!



- తాడ్వాయిలో ఇర్పసుకన్య- సునీల్ గెలుపుకు బ్రహ్మరథం,,
- ఊపందుకున్న ఎన్నికల ప్రచారం,,,
- అందరిసాకారంతో సుకన్య గెలుపు ఖాయం,,
- కాంగ్రేసుసీనియర్ నేత బొల్లు రమేష్ కుమార్,,

**ఏటూరునాగారం క్రైం డిశంబర్ 02( డిడి 9 వార్త)**

జిల్లాలో గెలుపు దిశగా కాంగ్రేసు అభ్యర్థులు ఉన్నారని బొల్లురమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు మంగళవారం ఆయనమాట్లాడుతు స్తానికసంస్థలు ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు దూసుకపోతున్నారన్నారు, ఎన్నికలప్రచారంలో బాగంగా గ్రామపంచాయితీల పరిదిలోని వార్డులవారిగా ఎన్నికలవేడిక్కిందన్నారు ఎన్నడులేనివిధంగా ఈసారి సర్పంచు ఎన్నికలలో అభ్యర్థులు తనదైన శైలిలో ప్రజలను కలుస్తూ ప్రభుత్వం చేపట్టిన చేసిన అభివృద్ధిని అవగాహన కల్పిస్తున్నారన్నారు ఎప్రభుత్వం చేయలేని పనులు సి ఎం రేవంత్ రెడ్డి అద్వర్యంలో కాంగ్రేసుప్రభుత్వం చేసిందన్నారు కాంగ్రేసుపార్టి సీనియర్ నేత బొల్లు రమేష్ కుమార్ కు ఉమ్మడివరంగల్ జిల్లాలో మంచిపరిచయాలు పట్టుకలిగి ఉంది జిల్లాలో కాంగ్రేసు అభ్యర్థులు గెలిచితీరుతారన్నారు ప్రజలు ఆదరించి గెలిపిస్తారని ఆయనదీమా వ్యక్తంచేశారు అదేవిధంగా తాడ్వాయిలో సర్పంచు అభ్యర్థిగా ఇర్పసుకన్య సునీల్ ప్రజల మనిషిగా పనిచేశారన్నారు అందుకే ఈసారి సర్పంచుగా ప్రజలు ఆదరించి గెలిపిస్తారన్నారు రెండొదపా కూడ సుకన్య సునీల్ సర్పంచుగా ఎన్నికవుతారని దీమావ్యక్తం చేశారు, తాడ్వాయి కొందపర్తి, ఇందిరానగర్ నర్సింగాపురం ఎర్రగడ్డ గ్రామాలను అభివృద్దిలో చాలాపనులు చేయించాడన్నారు మండలపార్టి అద్యక్షుడు బొల్లుదేవెందర్ అద్వర్యంలో సీనియర్ నాయకుడు లచ్చపటేల్, సిద్దిరెడ్డి పాకసాంబయ్య ఇంకా మిగతా నాయకులు, కార్యకర్తల సాకారంతో ముందుకెల్లి ఇంకా అభివృద్ధికి చేయుతనిస్తారు ఆవిశ్వాసం ప్రజల్లో ఉందన్నారు ప్రజలు ఆదరించి పట్టంకడుతారన్నారు,





# ఏడాది పూర్తైన సందర్భంగా అంతర్గాం తహసీల్దార్ కు సన్మానం

**పాలకుర్తి,డిసెంబర్2,(డిడి9 వార్త)**

అంతర్గాం మండల తహసీల్దార్ కార్యాలయంలో తూము రవీందర్ పటేల్ తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారుల ఆధ్వర్యంలో శుభాకాంక్షలతో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు సిబ్బంది శాలువా కప్పి సన్మానం చేస్తూ కేక్ కట్ చేశారు.

ఇదిలా ఉండగా, తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్న గ్రామ పాలన అధికారి మర్రి శంకర్ 'గ్రామ పాలన అధికారుల అసోసియేషన్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ'గా, అలాగే 'పెద్దపల్లి జిల్లా గ్రామ పాలన అధికారుల సమాఖ్య' అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు కూడా శాలువా కప్పి ఘన సత్కారం అందించారు.

ఈ కార్యక్రమంలో నాయాబ్ తహసీల్దార్ మల్యాల తిరుపతి, గిరిదావార్లు శ్రీమాన్, రమేష్ తదితర సిబ్బంది పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.




# జర్నలిస్టు ఇమంది ఉదయ్ కుమార్ అక్రమ అరెస్టు

- అరెస్టును ఖండించిన జర్నలిస్టులు...

**డి డి 9 వార్త కొత్తగూడెం**

కొత్తగూడెం నియోజకవర్గంలో మంగళవారం సీఎం పర్యటన సందర్భంగా మంగళవారం ఉదయం టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఇమంది ఉదయ్ కుమార్ ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.. దీంతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు అక్రమ అరెస్టులపై నిరసన తెలిపేందుకు జర్నలిస్టులు పోలీస్ స్టేషన్కు తరలివచ్చారు. టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఇండ్ల స్థలాలు, అక్రిడిటేషన్లు, ఇందిరమ్మ ఇండ్లు హెల్త్ కార్డులు కోసం గతంలో సీఎం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామానికి వచ్చిన సందర్భంలో నిరసన తెలిపారు. ఈనేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కొత్తగూడెం మన్మోహన్ సింగ్ ఎర్త్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి విచ్చేయుచున్న క్రమంలో ఉదయ్ కుమార్ ను ముందస్తు అరెస్టు చేశారు.. ఈ అక్రమ అరెస్టులకు నిరసనగా జర్నలిస్టులు, జర్నలిస్ట్ సంఘాలు మద్దతు తెలిపాయి. దీంతో దిగివచ్చిన పోలీసులు మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో టీయూడబ్ల్యూజే ఐజేయు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమంది ఉదయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం టి యు డబ్ల్యూ జే ఐ జేయు నిరంతరం పోరాటం చేస్తుందని ఎట్టి పరిస్థితుల్లో వెనక్కు తగ్గదని అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈశ్వర్, ఏర్పుల సుధాకర్, లక్ష్మణ్, సైదులు, కోలా కుమార్, సత్యనారాయణ, కొండా జంపన్న, కిరణ్ కుమార్, చదలవాడ సూరి మురళి కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# అంతర్జాతీయ నాయకత్వ శిబిరానికి తెలంగాణ నుంచి ఇద్దరు ప్రతినిధుల ఎంపిక

- రేయుకయి ఇంటర్నేషనల్ లీడర్‌షిప్ క్యాంప్‌కు యాదవరాజు, శ్రీనివాస్ ఆహ్వానం

**పెద్దపల్లి బ్యూరో, డిసెంబర్ 02 (డిడి9 వార్త):**



పశ్చిమ బెంగాల్, డార్జిలింగ్‌లో డిసెంబర్ 9-11 తేదీల్లో రేయుకయి అంతర్జాతీయ సంస్థ (జపాన్) ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ నాయకత్వ శిబిరానికి తెలంగాణ నుంచి ఎన్నైపి రాష్ట్ర అధ్యక్షులు కన్నెవేణి యాదవరాజు, నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ ఎంపికయ్యారు.

ఈ శిబిరంలో జపాన్, నేపాల్, శ్రీలంక, భూటాన్, బర్మా, ఇండియా దేశాల ప్రతినిధులు పాల్గొననున్నారు. వారి ఎంపికపై మిత్రులు, శ్రేయోభిలాషులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.